17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 22 జూన్ 2024 | పేజీలు 13

# పరిటాల సునీత ప్రమాణ స్వీకారం

### ముఖ్యమంత్రి, మంత్రులతో ప్రత్యేకంగా కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ





అనంతపురం, మేజర్ న్యూస్ : రాప్తాడు ఎమ్మెల్యేగా మాజీ మంత్రి ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ తొలి సమావేశంలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికలలో అత్యంత ప్రజాధరణతో అఖండ విజయం సాధించిన పరిటాల సునీతమ్మ తొలి అసెంబ్లీలో సమావేశంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్తో ఆమె ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరికి అభివాదం చేసి అనంతరం ఆమె ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేపట్టారు.

### అనంత నగర అక్రమ కట్టడాల్లో భారీగా చేతివాటం

# వకీల్ సాబ్

చక్రమార్గంలో

## చార్జ్ షీట్ పేరుతో బహిరంగ దోపిడీ




**చార్జ్‌షీట్ పేరుతో దోపిడీ!!**

ఎక్కడైనా అనధికారిక కట్టడం నిర్మితమవు తుంటే వాటిని పాక్షికంగా తొలగించి నియంత్రించే హక్కును ప్లానింగ్ అధికారులు కలిగి ఉంటారు. ఒకవేళ భవన యాజమాన్యం నుండి ప్రతిఘటన ఎదురైనప్పుడు కోర్టు ద్వారా చర్యలు తీసుకునే పద్ధతిని ప్లానింగ్ విభాగం లో కూడా ఛార్జ్‌షీట్ అంటారు. వాస్తవానికి ఆయా భవనాలకు సంబంధించి నియమ నిబంధనలు పాటించని వారిపై

- ఒక్క కేసులో కూడా న్యాయస్థానంలో పరిహారం రాబట్టని వైనం
- భవన యజమానులతో ములాఖత్
- న్యాయస్థానానికి చేరని మరికొన్ని ఛార్జ్ షీట్ ఫైల్స్
- అధికారులు నాడు బీరాలు.. నేడు మౌనంగా తప్పుకుంటున్న వైనం
- ఇది అనంత నగర ప్లానింగ్‌లో రూ. కోట్లలో గోల్మాల్

అనంతపురం నగరపాలక టౌన్ ప్లానింగ్ విభాగంలో రోజు రోజుకూ ఓ కొత్త అవినీతి వెలుగులోకి వస్తోంది. కొన్నేళ్ల నుండి నిన్న మొన్నటి వరకు కూడా భవనాల నిర్మాణ సమయంలో అంచలంచెలుగా అవినీతి చోటు చేసుకుంటున్నట్టు ఆధారాలతో "మేజర్ న్యూస్" పలు కథనాలు ప్రచురించింది. ఇదంతా ఒక ఎత్తు అయితే అనంత నగర అక్రమ కట్టడాల్లో చార్జ్ షీట్ల పేరుతో భారీగా చేతివాటం ప్రదర్శించారన్న విషయం ఇప్పుడే తాజాగా వెలుగులోకి వస్తున్నది.

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్

04 పేజీలో

### అనంతపురం నగరానికి

# అద్భుతమైన గౌరవం దక్కింది



అనంతపురం నగర మేయర్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రష్యాలోని కజాన్ లో జరిగినటువంటి బ్రిక్స్ దేశాల మేయర్ల సమావేశంలో పాల్గొన్నందువల్ల అనంతపురం నగరంకు అద్భుతమైన గౌరవం దక్కిందని అనంతపురం నగర మేయర్ వసీం అన్నారు. శుక్రవారం రష్యాలోని కజాన్ నగరంలో బ్రిక్స్ మేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి సమావేశంలో అనంతపురం గురించి మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. 5 వేల కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్నటువంటి రష్యా దేశం గుర్తించినందుకు అనంతపురం నగర ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు. అనంతపురం నగరాన్ని వేల కిలోమీటర్లు ఉన్నటువంటి రష్యా గుర్తించిందంటే

మిగతా 3లో



### జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### సామూహిక యోగాసనాల నిర్వహణ... ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిం చారు. స్థానిక ఆయూష్ విభాగం, జిల్లా పోలీసుశాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ గౌతమిసాలి పాల్గొన్నారు. చిన్ముద్ర, జ్ఞానముద్ర, నమస్కార ముద్ర, ప్రార్థనలతో ప్రారంభించి పలు యోగాసనాలను సామూహికంగా నిర్వహించారు.

మిగతా 03



**సూర్య ఎఫెక్ట్...** వరస కథనాలకు స్పందించిన జిల్లా విద్యాశాఖ..

మిగతా 04




# యోగాతో మానసిక ప్రశాంతత

### ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ సాధన చెయ్యాలి

### సమాజంలో అందరికీ యోగాను చేరువ చేయాలి

### వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్య రావు

### ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య విద్యార్థులు, నర్సులు, మినిస్టీరియల్ స్టాఫ్, సెక్యూరిటీ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, మనతోపాటు సమాజంలోని అందరినీ యోగాకి సంసిద్ధత చేయాలని, యోగ ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని

మిగతా 02






యోగాసనాలు వేస్తున్న శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు కరుణాకర్ బాబు, ఎంపి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి యోగా పై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. యోగా ఆచరించడం ద్వారా ఎంత క్లిష్ట పరిస్థితి ఎదురైన తట్టుకునే ఆత్మస్థైర్యం మీ సొంతం అవుతుందని పేర్కొన్నారు. అలాగే యోగాసనాలు వేయడం వల్ల ఏకాగ్రత రెట్టింపు అవుతుందని, మానసికంగా శారీరకంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

▸▸ మొదటి పేజీ తరువాయి




పొందుతామని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక నొప్పులు, జబ్బులను యోగా మరియు ప్రాణాయా మంతో నయం చేయవచ్చు అని, మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, మానసిక ఉల్లాసానికి యోగ ఎంతగానో సహకరిస్తుందని వైద్య విద్యార్థులు ప్రతిరోజు యోగా బ్యాసన చేయడం ద్వారా ఏకాగ్రత కుదురుతుందని తెలిపారు. తరు వాత యోగా శిక్షకులు మారుతి ప్రసాద్, హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ యోగా శిక్షకులు డాక్టర్ శంకర్ నారాయణ, ప్రాణాయామ యోగ శిక్షకులు ముద్దారి నాని నఓమి ల పర్యవేక్షణలో అందరితో యోగ ప్రోటోకాల్ ప్రకారము యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ మీనాక్షమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికాంత్ రమణ అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ తెలుగు మధుసూదన్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ డాక్టర్ సుచిత్ర శౌరి, మెన్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, ఆర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, డాక్టర్ సునీత, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ వరదరాజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ రజని, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, నర్సులు సంఘం ప్రెసిడెంట్ శ్రీదేవి, ఎర్రమల సుజిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి అంటూ అనంతపురం పార్లమెంట్ టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డా. పత్తి హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తప్ప, కూలీలతో పాటు అందరు అర్హులే అని, తెల్ల రేషన్ కార్డు తప్పని సరి అన్నారు. ఏడాదికి రూ.22లు మాత్రమే 5సంవత్సరాలు ఒకేసారి రూ.110లు మాత్రమే చెల్లించాలన్నారు. 18 నుండి 55సంవత్సరాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులు అని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి, బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలన్నారు. ప్రయోజనాలు పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000లు ఇన్సూరెన్స్, అలాగే ప్రమాదవశాత్తూ మరణం వల్ల రూ.6,00000లు, ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా రూ.30,000లు ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ.30,000లు, చొప్పున వచ్చే అవకాశం ఉంది. 1సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100% ఉంటే 5లక్షల పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి రూ.110లు చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి రూ.22లు అన్నారు. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) ఎంపిడిఓ/ఎమ్మార్వో లను సంప్రదించంచాలన్నారు.

### పెన్నహొబిలం పరిసరాల్లో

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పరిసరాల్లో మండల విస్తరణ అధికారి చంద్రమౌళి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర శుక్రవారం పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదాన్ని తొలగించారు. తాగునీటి ట్యాంకుల వద్ద ఉన్న అపరిశుభ్రత నివారణకు అవసరమైన చర్యలు చేపట్టారు. దారి పొడవునా అపరిశుభ్రంగా నెలకొన్న ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. ఆలయ పరిసరాల్లో అనంతపురం రహదారి, ఉత్తర ద్వార గోపురం, దక్షిణ ద్వార గోపురం పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా బయటి ప్రాంతాలకు తరలించారు. భక్తులకు అసౌకర్యంగా దర్శనమిస్తున్న ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు బయటకు తరలించి పరిసరాల పరిశుభ్రత కు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మా పదేళ్ల కల నెరవేరింది, ప్రజా ప్రస్థానం మొదలైంది..

### జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదా లో శాసనసభ లో ప్రమాణస్వీకారం చేసిన మా అధినేత పవన్ కళ్యాణ్ ని చూసి మా అందరి మనసు ఆనందంతో ఉప్పొంగిపోయిందని బళ్లారి అనిల్ పేర్కొన్నారు. జనసేన కార్యకర్తగా మా నాయకుడు పవన్ కళ్యాణ్ అసెంబ్లీ కి వెళ్లాలి.. పవన్ కళ్యాణ్ అను నేను అని ప్రమాణస్వీకారం చేయాలనేది పదేళ్ల మా అందరి కల ఇప్పుడు నెరవేరిందని బళ్లారి అనిల్ అన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు దగ్గిపాటి ప్రసాద్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసినందుకు వారికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బెలుగుప్పలో "నేను బడికి పోతా" కార్యక్రమం

### "పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు.. బడిలో"



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే, ఎంఈఓ హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, వరప్రసాద్ ఆధ్వర్యంలో "నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు అధికారులు మాట్లాడుతూ "రండి నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా జూలై 12లోపు బడి మానేసిన పిల్లలను గుర్తించి మళ్లీ బడిలోకి చేర్పించడం, గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, వాలంటీర్ల సాయంతో ఆ పిల్లలను బడిలో చేర్పించడం, స్టూడెంట్ కిట్ ఇతర విద్య ప్రోత్సహకులు అందించడం, నూతనంగా బడిలో చేరిన పిల్లలను సామర్థ్యాలు మదింపు చేయటం, వయసుకు తగిన తరగతుల చేర్చి ఆ తరగతిస్థాయి అందుకొనేందుకు బ్రిడ్జి కోర్సులను ఉపయోగించడం, బడి ఈడు పిల్లలందరినీ బడిలోకి చేర్పించి బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



జేష్ఠ మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం అనంతపురం మూడవ రోడ్ లోని శిరిడి సాయి మంది రంలో శాస్త్రోక్తంగా సత్యనా రాయణ స్వామి వ్రతం నిర్వహించారు. కార్యక్ర మంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామి వారి కథలను ఆలకించి.. వ్రతాన్ని ఆచరించారు.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్



## రాష్ట్ర మంత్రులకు టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు శుభాకాంక్షలు

### మంత్రులు లోకేష్, సవితమ్మలకు పుష్పగుచ్ఛం అందజేత

**కూడేరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రులుగా పదవి బాధ్యతలు స్వీకరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరైన రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, సవితమ్మలను టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు మంత్రులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గాన పయనిస్తుందని.. అదే సమయంలో అనంతపురం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేయాలని టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

## యోగాతోనే మన ఆరోగ్యం సాధ్యం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా మండల పరిషత్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పలువురు మాట్లాడుతూ ఆరోగ్యం మన చేతుల్లో యోగాతో సాధ్యం మరియు ప్రతినిత్యం ఉదయం మీ ఇంట్లో వాళ్లతో యోగా చేస్తే శారీరక, మానసిక ఆరోగ్య ప్రధాయునిగా, ఒత్తిడి నివారిణిగా యోగ విశిష్టత ఎనలేనిదని పేర్కొన్నారు. మండల స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో జిల్లా పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహించారు. విద్యార్థులకు యోగాసనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు బలరాం, ఎంఈవోలు, విఆర్వోలు, ముఖ్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తరితదులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి ఒక పెద్ద వరం

### - బిజెపి మండల అధ్యక్షులు మల్లా చౌదరి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా కనేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూటమి నాయకుల తో కలసి బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ మానవాళికి ఒక గొప్ప వరం అన్నారు మన పూర్వీకులు యోగా చేయడం వలన నేటికీ వంద సంవత్సరాలు పైన బ్రతుకుతున్నారన్నారు. యోగా వలన మానవ శరీరంలో నాడీ వ్యవస్థ సంకోచం చెంది ఎలాంటి రోగాలు రాకుండా యోగ దోహదపడుతుంది అన్నారు. విద్యార్థుల దశలో నుండి యోగ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు రామప్ప, రామాంజనేయులు, అంజి, శివరాజు, మరియు టీడీపి కార్యకర్తలు, బిజెపి మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు అరుణమ్మ, ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జడ్పీ సి.ఇ.ఓ వైఖోమ్ నిదియ దేవి, నగర పాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆయుష్ విభాగం డాక్టర్ తిరుపతి నాయుడు, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థానిక శాఖ నిర్వాహకులు, పలువురు సి.ఐ.లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలోని ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవని పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాయం పల్లి, నేరమెట్ల గ్రామాల్లో డ్రైడే , ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పరిసరాలను సచివాలయ సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డెంగీ, మలేరియా జ్వరాలకు కారణమైన దోమల వ్యాప్తి నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నట్లు తెలిపారు. జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని అపరిశుభ్రత నెలకొన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. మురికి నీటి నిల్వల వద్ద అబేట్ ద్రావణం, ఆయిల్ బాల్స్ వేయించారు. ప్రతి ఒక్కరూ మురికి నీటి నిల్వలు లేకుండా, లార్వా పెరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు వెంకటేష్, సలీమ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనంతపురం నగరానికి
## అద్భుతమైన గౌరవం దక్కింది

▸▸ మొదటి పేజీ తరువాయి



అనంతపురం నగరంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి విజయంగా భావిస్తున్నాను. ఇంత మంచి సదస్సుకు అనంతపురం నగర ప్రథమ పౌరునిగా నాకు అవకాశం లభించింది అంటే ఇది నగరంలోని ప్రజలందరి విజయంగా భావిస్తున్నా. ఇందులో 50 మంది వరకు మేయర్లకు అవకాశం వస్తే భారతదేశ నుంచి కేవలం ఐదు మందికి మాత్రమే సదస్సులో హాజరైతే అందులో నాకి కూడా అవకాశం దక్కడం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి అద్భుత అవకాశం లభించడానికి ముఖ్య కారణం అనంతపురం నగరానికి ఉన్నటువంటి చారిత్రాత్మక వారసత్వ సంపదే ముఖ్య కారణం. ఇందులో పాల్గొనడంతో అనంతపురం నగరమునకు సంబంధించి, జిల్లాకు సంబంధించినటువంటి వారసత్వ సంపద గురించి తెలియజేయడానికి అంతర్జాతీయ స్థాయిలో నాకు అవకాశం దక్కడం మన పూర్వీకుల వారసులుగా గర్వపడుతున్నాను. భారతదేశ, ఆంధ్రప్రదేశ్, అనంతపురంలో ఉన్నటువంటి సంస్కృతి, సాంప్రదాయాలు అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి మేయర్లకు, ప్రతినిధులకు తెలియజేసే అవకాశం నాకు లభించింది. ఆయా దేశాల్లో ప్రధాన నగరాల్లో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం అవలంబిస్తున్నటువంటి విధానాలను తెలుసుకొనే అవకాశం నాకు దక్కింది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మేయర్ల సదస్సులో పాల్గొనడంతో కొత్త అనుభవం వచ్చింది అన్నారు. అక్కడ పర్యావరణానికి,మొక్కల పెంపకానికి చేపట్టినటువంటి విధానాలను అనంతపురం నగరంలో కూడా కొంతమేరకు అమలు చేయడానికి అవకాశం ఉందన్నారు. వివిధ దేశాల్లో పరిపాలన ఎలా ఉందో అవగాహన ఏర్పడిందన్నారు. అనంతపురం నగరం చరిత్ర, జిల్లాకు సంబంధించి పెనుగొండ, లేపాక్షి పలు అంశాలతో కూడినటువంటి పుస్తకాన్ని అందజేయగా ఆ పుస్తకాన్ని ఎవరైనా చదువుకోవడానికి బ్రిక్స్ లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు అన్నారు. ఇంత మంచి అవకాశం రావడానికి జగన్మోహన్ రెడ్డి గారు, అనంత వెంకటరామిరెడ్డి గారు నాకు మేయర్ గా అవకాశం కల్పించి నందు వల్లే అని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అభివృద్ధికి సంబంధించి అనంతపురంకి సంబంధించినటు వంటి వాటిని ఎంపిక చేసుకుని పాలకవర్గం, స్థానిక ప్రజా ప్రతినిధిలు, అధికారులతో చర్చించి అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకొని కొన్నింటిని అయినా అమలు చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు.





### ప్రైవేటు పాఠశాలల్లో
# నిలువు దోపిడీ

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా**

**ఏవీఆర్ స్కూల్లో పాఠ్యపుస్తకాలు సీజ్**

**విద్యాశాఖ అధికారుల పరివేక్షణ లోపం**

**గుత్తి, మేజర్ న్యూస్ :** తమ పిల్లలకు ఉన్నతమైన, నాణ్యమైన చదువులు చదివించాలని తల్లిదండ్రులు అలోచనను పసిగట్టిన ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యం దానిని ఆసరగా తీసుకోని ఆధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు నడ్డీ విరుస్తున్నారు. మండల విద్యాశాఖ పరివేక్షణ లోపంతో ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా ప్రవేటు పాఠశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానులకు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలు ఫీజులకు ఆశపడి నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి అడ్మిషన్లు ఇస్తున్నారు. కనీసం స్కూల్లో క్రీడా మైదానం లేకున్నా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రవేటు పాఠశాలల్లో నోటుపుస్తకాలు విక్రయాలు అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఏవీఆర్ స్కూల్ ఎదుట ధర్నా :** పట్టణంలోని గుత్తి ఆర్‌యస్‌లోని ఎవీఆర్ ప్రవేటు పాఠశాల ఎదుట ఏస్ ఏఫ్ ఐ నాయకులు రమేష్ అద్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. నిబంధనలు కు విరుద్ధంగా ఎవీఆర్ ప్రవేటు పాఠశాలలో అధిక ఫీజులు పాఠ్యపుస్తకాలు విక్రయాలు చేస్తున్నట్లు సమాచారంతో ఏఐఏస్ఏఫ్ నాయకులు చేరుకోని పాఠశాల ఎదుట నిర్వహించారు. అనంతరం సంబందిత విద్యాశాఖ అధికారి రవినాయక్ సమాచారం ఇవ్వడంతో అయన పాఠశాల చేరుకోని పరిశీలించగా స్కూల్ నందు గౌడన్ నందు నిల్వ ఉన్న నోటుపుస్తకాలను యంపిడిఓ అధికారుల వీర్వోఓ పవిత్ర సమక్షంలో పాఠ్యపుస్తకాలు సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం కు యంఇఓ రవినాయక్ నోటీసులు జారి చేశారు.



## యోగా సాధనతో శారీరక, మానసిక ఒత్తిడి దూరం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం దినచర్యగా అలవాటు చేసుకోవాలని, యోగా ద్వారా శారీరక, మానసిక ఒత్తిడి తగ్గి పరిపూర్ణ ఆరోగ్యానికి తోడ్పాటునందిస్తుందని సి హెచ్ ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎం డి షఫీ తెలిపారు. శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చిన్న ముష్టూర్ కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ సాధనతో చేకూరే ప్రయోజనాలను వివరించారు. యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. యోగ భారతదేశ ప్రాచీన వ్యాయామ ప్రక్రియ అని గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2015 ఐక్యరాజ్యసమితి సమీక్షలో యోగా కు ప్రాచుర్యం కల్పించేందుకు ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ హిమబిందు విద్యార్థులకు పలు యోగాసనాల గురించి వివరించి వారితో సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రాశస్త్య కుమారి, సూపర్వైజర్ శేఖర్, సీవో భగవాన్ దాస్, ఆరోగ్య కార్యకర్త రాఘవేంద్రరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్ష సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్



ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు డిజిటల్ అసిస్టెంట్స్‌తో ఎంపీడీవో సుబ్బరాజు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం సెక్యూరిటీ బేస్డ్ సర్టిఫికెట్లు వాడుకలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 2) ప్రతి సచివాలయం నుండి ప్రతి రోజూ కనీసం 10 ఇ- సర్వీసెస్ లను డెలివరీ చేయుట, 3) సచివాలయ సిబ్బంది అందరూ ప్రతి రోజు ఉదయం 10.00 గంటలలోగా విధిగా బయోమెట్రిక్ అటెండెన్స్ లను వేయుట, 4) ఇ- సర్వీసెస్ ద్వారా సేకరించిన నగదు మొత్తమును అదే రోజు సంబంధిత అధికారులకు జమచేయుట మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, డిజిటల్ అసిస్టెంట్స్ సంజీవ రాయుడు, చంద్ర మోహన్ రాజు, రాధ, ఝాన్సి, హారిక, జగదీశ్వర్ నాయక్, అక్రం భాష, రాజేష్, గంగేశ్వర్, మురళీధర్, రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## 101 టెంకాయలు కొట్టి మొక్కును తీర్చుకున్న నెలగొండ వెంకటేశ్వర్లు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులైన గుమ్మనూరు జయరాం అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని, అలాగే అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేస్తున్న రోజున 101 టెంకాయలు కొడతానని మొక్కుకున్న నెలగొండ వెంకటేశ్వర్లు మొక్కు తీరిన సందర్భంగా శుక్రవారం గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పాత గుంతకల్లోని వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి మహర్షుల వారికి పూజ నిమిత్తం మొక్కు ప్రకారంగా 101 టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీలీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్.కృష్ణారెడ్డి, గుంతకల్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు ఆనంద్, వాల్మీకి జిల్లా సాధికారత కమిటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ నాయుడు, తలారి మస్తానప్ప, కోడి శీన, రమేష్, చిపిగిరి ప్రతాప్, తాండూరు గోపి, కౌన్సిలర్లు ఇన్చార్జులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం నందు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. శ్రీ చిక్కనేశ్వర దేవాలయం ఎదురుగా గల కాలనీ నందు తిరుగుతూ నాగిరెడ్డిపల్లి ప్రసాద్ ఇంటిలోకి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా ప్రబలే అవకాశం ఉందన్నారు. అనంతరం మండల కేంద్రం కొత్తపల్లి సమీపాన వద్దనున్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిసరాల శుభ్రతను కొన్ని భవనాలు అర్ధాంతరంగా ఆగిన భవనాలను పరిశీలించారు. స్కూలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మంజుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగవరం పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.12వేలు విలువ గల సామాగ్రి వితరణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గంగవరం ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పూజారి ఎర్రిస్వామి, శ్రీనివాసులు, భూపతి నాయుడు, శివ లు రూ.12వేల విలువ గల (గోడ గడియారం మరియు వైర్ లెస్ డిజిటల్ మైక్ అండ్ స్పీకర్) ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డికి శుక్రవారం అందించడం జరిగింది. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదివిన పాఠశాలకు మేము ఇచ్చిన కానుక పెద్దదేం కాదని, మున్ముందు పాఠశాలకు ఇంకా సాయం చేస్తామని తెలిపారు. పాఠశాలకు పూర్వ విద్యార్థులు సామాగ్రిని అందించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో
# మరమ్మతులు చేపట్టాలి

**అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి**

**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**



**శెట్టూరు, మేజర్ న్యూస్:** శెట్టూరులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం శెట్టూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వాటర్ ట్యాప్ లు, కాంపౌండ్ వాల్ లను సరి చేయాలని, మరమ్మతు పనులు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. హాస్టల్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మళ్లీ ఈనెల 25 లోపు హాస్టల్ తనిఖీ చేయడం జరుగుతుందని, అప్పట్లోపు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హాస్టల్లోని స్టోర్ రూమ్, కిచెన్ సెక్షన్, గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలనుపరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, తహసీల్దార్, ఎంపిడిఓ, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపిఈడబ్ల్యూఐడిసి ఏఈలు, హాస్టల్ వార్డన్, ఇతర మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
# ప్రమాణ స్వీకారం..

- టిడిపి నాయకులు మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు
- మున్నా నగర్‌లో టపాసులు కాల్చి కేక్ కటింగ్...



మున్నా నగర్ రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ శుక్రవారం శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అనంతపురం 21వ డివిజన్ మున్నా నగర్ లో టిడిపి నాయకులు, మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాలుస్తూ.. కేక్ కట్ చేసి దగ్గుపాటి ప్రమాణ స్వీకారాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం చారిత్రాత్మకమని.. ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంచలన తీర్పునిచ్చారన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ అనంత నగర అభివృద్ధిలో చెరగని ముద్ర వేస్తారనడంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీ నరసింహ, మాజి కార్పొరేటర్ భారతి, అంజి, నాగరాజు, బి కే ఎస్ నాగరాజు, రుషి వర్ధన్, రఘు, నాగేంద్ర, చిన్న ఆంజనేయులు, దస్తగిరి, వినోద్ దేవి, నిర్మల, అంజలి, రేవంత్ సుదర్శన్ వలి సదా మాధవ్ ముఖేష్ మోహన్, రవి మంజు నితిన్ కౌశిక్ శివ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రతిరోజు యోగ చేస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ పద్మవతమ్మ యోగ గురువు భార్గవి అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుత్తి పట్టణ సమీపంలోని గేట్స్ కళాశాలలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను యోగ గురువు భార్గవి కళాశాల విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో యోగసనాలు చేయించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు కనీసం ఒక గంట యోగ కోసం కేటాయించి శ్వాస పై ధ్యాస ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురయ్య, ఎన్ ఎస్ ఎస్ అధికారి రాజేష్, పిడి జోయెల్ అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





## దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్
# అను నేను..

**అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**చంద్రబాబు, లోకేష్, పరిటాల సునీతతో సహా పలువురు నేతలను కలిసిన దగ్గుపాటి**

**ప్రమాణ స్వీకారం అనంతరం దగ్గుపాటి నివాసంలో సంబరాలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ అను నేను అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో తొలి రోజు తన వంతు రావడంలో దగ్గుబాటి ప్రసాద్ ఎంతో ఉత్సాహంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఎక్కడా మాటల్లో తడబడకుండా శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల, నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని .. భారత దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతని కాపాడుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను .. అంటూ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతలను కలిసారు. వారికి నమస్కారం తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటి నివాసంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తవల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షకిల్ షఫీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్.మురళి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిడిపి నాయకులు గంగారామ్, మైనార్టీ నేత తాజుద్దీన్, దగ్గుపాటి ప్రసాద్ సోదరుడు ప్రతాప్, ఇతర నాయకులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై దగ్గుపాటి అన్న నినాదాలు హోరెత్తించారు. దీంతో ఎమ్మెల్యే నివాసంలో ఒక సందడి వాతావరణం కనిపించింది.

# వక్రమార్గంలో వకీల్ సాబ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ఛార్జ్ షీట్ పక్కా ఆధారాలతో కోర్టులో ప్లానింగ్ అధికారులు దాఖలు చేస్తారు. అప్పుడు ఆ కేసు అడ్వకేట్ చేతుల్లోకి వెళ్తుంది. ఆ సంబంధిత అడ్వకేట్ ద్వారా కోర్టుకు సంబంధిత ఛార్జ్ షీట్ వివరాలను పొందుపరచడంతో ఆ ఛార్జ్ సీట్ కాస్త కోర్టు కేసుగా మారిపోతుంది. ఇక్కడి నుండి అసలు కథ మొదలవుతుంది కోర్టు పెండింగ్ ప్రకారం కేసు విచారణ జరుగుతుంది. జడ్జిమెంట్ కు రాని సందర్భాల్లో కోర్టు తరపు సంబంధిత వ్యక్తులకు సమన్లు పంపుతారు. ఫైనల్ జడ్జిమెంట్ వచ్చేవరకు వాయిదాలకు ముద్దాయిలు రావాల్సి ఉంటుంది. ఈ విచారణ సమయంలోనే ముద్దాయిలు సంబంధిత ప్లానింగ్ అధికారులతో కాంప్రమైజ్ అయ్యే అవకాశం ఉంటుంది. అప్పుడు కోర్టు కూడా కేసు కొట్టి వేసే అవకాశం లేకపోలేదు. ఇదంతా లాంగ్ ప్రాసెస్ అయితే వాయిదాలు కేసు, ఇతరత్రా దానికి ముద్దాయిలుగా పరిగణలోకి తీసుకునే భవన యాజమా నులు ఈ తతంగం అంతటికీ చెక్ పెట్టేందుకు ఓ రాజీకి వస్తారని తెలిసింది. వక్రమార్గంలో ఓ వకీల్ సాబ్, వంత పాడుతున్న డిసిపి నగరపాలక పరిధిలోని అనధికారిక భవనాలకు సంబంధించి అధికారుల లెక్కల ప్రకారం ఓ రెండు, మూడు సంవత్సరాలకు సంబంధించి దాదాపు 200 భవనాలకు ఛార్జ్ షీట్ దాఖలు చేశామని గురువారం నగరపాలక కమిషనర్ మెఘ స్వరూప్ ఓ దినపత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన చెప్పిన లెక్కలే తప్పు అని డిసిపి 'మేజర్ న్యూస్' కు మరోలా చెబుతున్నాడు. 'మేజర్ న్యూస్' కు అందిన సమాచారంతో ఇలా పక్క ఆధారా లతో బహిర్గతం చేస్తోంది. ఛార్జ్ షీట్ ఎన్ని దాఖలు చేశామన్నది లెక్కే కాదు న్యాయస్థానం ద్వారా నిబంధనలు పాటించని భవన యాజమాన్యాల నుండి ఏమి రాబట్టారు.. ఏ మేరకు చర్యలు తీసుకున్నారు. ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు? అన్నదే ఇక్కడ. అసలైన ఆ లెక్కలనే కప్పి పుచ్చి భారీగా ఛార్జ్ షీట్ల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని తెలుస్తోంది.



కలెక్టరేట్ కు పోయే పూలే విగ్రహం పక్కన ( ఇందులో మున్సిపాలిటీ లేఔట్ మిగులు స్థలం ఆక్రమణ) రెండవది వైసిపి కార్యాలయానికి అనుకొని ఉన్న ఓ పెద్ద భవంతి



అధికారులు ఛార్జ్ షీట్స్ దాఖలు చేసిన నగరంలోని ఓ రెండు భవంతులు

### ఇదీ లెక్క...

256 ఫైల్స్.... ప్లానింగ్ అధికారులు చెబుతున్న అడ్వకేట్ ఛార్జ్ షీట్లను కోర్టు కేసుగా మారని ఫైల్స్ 20ు40 వీటిలోనే అసలు మతలబ్ దాగి ఉంది. 'మేజర్ న్యూస్' కు అందిన అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఈ ఛార్జ్ షీట్స్ కారణంగా ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చిన దాఖలాలు లేవని, కేవలం ఓ అడ్వకేట్, నగరపాలకలోని ఓ ముఖ్య అధికారికీ, కొందరు పాలకులకు కాసులు కురిపించే కల్పవృక్షంలా వీటిని మార్చుకున్నారని సమాచారం. ఆ భవన యాజమానులు ఎవరెవరు? ఎవరెవరి నుండి ఏ మేరకు వసూలు చేశారు? అసలు వాయిదాలకు భవన యాజమానులు వస్తున్నారా? కనీసం వాయిదాల స్థాయికి ఎంతమందిని అడ్వకేట్ తీసుకెళ్లారు. అసలు ఆ ఫైల్స్ ఎందుకు కోర్టు కేసుగా మారలేదు. అందులోని మతలబ్ డబ్బు ఏంటి? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు 'మేజర్ న్యూస్' మేజర్ గానే మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకుని వస్తావని తెలియజేస్తున్నాం.

# సూర్య ఎఫెక్ట్...

**వరస కథనాలకు స్పందించిన జిల్లా విద్యాశాఖ..**

**కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, యూనియన్ నాయకులతో డి ఈ ఓ సమావేశం**

**పుస్తకాలు అమ్మినా అధిక ఫీజులు వసూలు చేసినా కఠిన చర్యలు...**

**శృతి మించితే గుర్తింపు రద్దు చేస్తాం...**



కార్పొరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులకు ఆదేశాలు ఇస్తున్న డి ఈ ఓ వరలక్ష్మి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ.. ఫీజుల దోపిడీతో విద్యార్థుల తల్లిదండ్రులను అప్పుల ఊబిలోకి నెడుతున్న వైనాన్ని... తమ పాఠశాల పేర్లు ముద్రించిన పుస్తకాలను మాత్రమే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్న దాస్టికాన్ని.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న అనేక లోపాలను ఎండగడుతూ గత మాసం నుంచి నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ అనేక కథనాలను ప్రచురించింది. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని సైతం తూర్పారబడుతూ వార్తలను రాసింది. వరస కథనాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. నివేదికల పేరిట నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఆమె తప్పు పట్టారు. శుక్రవారం అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులను డీఈఓ కార్యాలయానికి పిలిపించి హెచ్చరించారు. ఇకపై పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించినా.. అధిక ఫీజులు వసూలు చేసినా.. ఫీజుల పట్టిక ఏర్పాటు చేయకపోయినా.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి శృతిమించి వ్యవహరిస్తే గుర్తింపును రద్దు చేసేందుకు సైతం వెనకాడబోమని డీఈవో వరలక్ష్మి స్పష్టం చేశారు. అయితే.. జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఆదేశాలను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాటిస్తే సంతోషమే. అతిక్రమిస్తే.. ఆధారాలతో సహా నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను పాఠకులు, ఉన్నత అధికారుల ముందు ఉంచుతుందనడంలో సందేహం లేదు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రమాణ స్వీకారంపై టిడిపి నాయకుల సంబరాలు

**– దగ్గుపాటి ప్రసాద్ గెలుపు పనిచేసిన నాయకులకు ధన్యావాదాలు**



అనంతపురము మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణా స్వీకారం అనంతరం రాష్ట్ర సచివాలయంలో టిడిపి రాష్ట్ర నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌తో ప్రముఖ ముస్లిం మైనారిటీ నాయకులు షకీల్ షఫీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కంట రాయల్ మురళిలు కేక్ కట్ చేయించి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుశాలువాతో సన్మానించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఉద్దండ రాజకీయ నాయకులుగా 40 సంవత్సరాల ఇండస్ట్రీగా చెప్పుకునే నాయకులను మట్టి కరిపించిన దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు వారు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగారాం పాల్గొన్నారు.

# చెట్లను రక్షిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పదవి బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా, జనసేన జిల్లా యువ నాయకులు పాలగిరి చరణ్ తేజ్ ఆధ్వర్యంలో అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకోని, మొక్కలు నాటడం జరిగింది .. అలాగే పవన్ సార్ అఖండ విజయానికి గుర్తుగా, బాధ్యతగా ప్రతి అభిమాని,కార్యకర్త మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటు.. పిలుపునియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్కవరి అనంతపుర్ అనీల్ జనసేన పార్టీ నాయకులు సంజీవరాయుడు ,మహాలక్ష్మి ,అంజి, రమణ, కార్తీక్, ఇతర నాయకులు కార్యకర్తలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రామలింగారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : అమరావతి అసెంబ్లీ సెక్రటరియేట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (కోడుమూరు నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు) కాటప్పగారి రామలింగారెడ్డిలు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో పుష్పగుచ్చల అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గంలోనీ పరిస్థితులపై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి తో అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అనంతరం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు రామలింగారెడ్డి పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# ఖాద్రీశుడి చింతపూల ఉత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని తుమ్మల రోడ్డులో ఉన్న కుంతి తీర్థం మండపం నందు శుక్రవారం ఖాద్రి నరసింహస్వామి చింతపూల ఉత్సవ ము కన్నుల పండుగగా సాగింది. ఆలయ అధి కారులు, అర్చకులు సాయంత్రం స్వామి వారి అమ్మవార్ల ఉత్సవమూర్తులను చింతపూల మనం వద్దకు తీసుకెళ్లి అక్కడ స్వామివారికి పూజా కైంకర్యాలు ప్రసాద వినియోగం కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ గావిం చారు. ఈ కార్యక్ర మానికి ఉభయదారులుగా ఎం. నారాయణ స్వామి వాల్మీకి మసాల్తి వంశస్థులు వ్యవహరించారు. అనంతరం స్వామి వారిని తిరువీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు లక్ష్మీనరసిం హస్వామి దర్శించు కోవడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించండి

**– ఏరువాక పుట్టపర్తి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జాన్సన్**



కదిరి, మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఖరీఫ్ పంటల సాగు ప్రారంభమైందని డివిజన్ పరిధిలో రైతులు ధాన్యాల పంటలు సాగు చేసే విధంగా వారికి అవగా హన కల్పిం చాలని ఏరువాక కేంద్రం పుట్టపర్తి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జాన్సన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం నందు సమావేశం ఏర్పాటు చేయగా వారితో పాటు పలువు శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు.. శిక్షణ లో డాక్టర్ జాన్సన్ తో పాటు కే. రామసు బ్బయ్య మాట్లాడుతూ శాస్త్రవేత్త ఆధ్వ మిల్లె ట్స్ యొక్క ప్రాము ఖ్యత వివరించారు. 2023 సంవత్సర మును మిల్లెట్స్ సంవత్సరముగా గుర్తించా రన్నారు. రోజురోజుకు చిరుధాన్యాల సాగు తగ్గడం వలన రైతు లకు ఆదాయము, ఆరోగ్యము తగ్గుతోం దన్నారు. కావున రైతు లకు ఈ శిక్షణ కార్యక్ర మంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత తెలియ జేయడం జరిగింద న్నారు. డాక్టర్ ప్రసన్న రాజేష్ ప్రధాన శాస్త్ర వేత్త, హెడ్ వ్యవ సా య పరిశోధన స్థానం కదిరి వారు మాట్లాడుతూ వేరుశనగలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు రకాలు సస్యరక్షణ ఎరువుల యాజమా న్యం గురించి వివరిం చారు. డాక్టర్ డాక్టర్ మాధవిలత మాట్లాడుతూ చిరుధాన్యాల్లో చిరుధాన్యాల సాగులో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, మెలకువలు, ముఖ్యంగా సత్య సా యి జిల్లాలో సాగయ్యే మిల్లెట్స్ రాగి, కొర్ర, సామ, సజ్జ మొదలగు పంటల గురించి విత్త నం నుంచి తన నుంచి విత్తనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజే శారు. అంతేకాకుండా చిరుధాన్యాల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను గురించి తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లా డుతూ మిల్లెట్స్ జిల్లాలో ముఖ్యంగా మడక శిర ప్రాంతంలో రాగి ప్రాముఖ్యత కదిరి ప్రాంతంలో సజ్జ ప్రాము ఖ్యత అంతేకాకుండా వీటి ద్వారా లభ్యమయ్యే పోషకాలు వివరించారు. అంతేకా కుండా వ్యవసాయ శాఖలో జరుగుచున్న వివిధ కార్యక్రమాలు, వివిధ పథకాల గురిం చి వివరించడం జరి గింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతు లకు సజ్జ సాగులో మెలకువలు పుస్తకాన్ని రైతులు అందజేయడం జరిగినది. అంతేకాకుం డా కొర్ర విత్తనం కూడా రైతులకు సరఫరా చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏడిఏ సంచాలకులు సత్య నారాయణ , ఎన్జీవో ఆర్గనైజేషన్సు ముఖ్యంగా వాసన్ వారు, వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థులా... హమాలి కూలీలా??

**– జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులతో పుస్తకాల మూటలు మోపిస్తున్న హెచ్ఎం..**

**– వయసుకు మించిన భారాన్ని మోయలేక అవస్థలు పడ్డ విద్యార్థులు...**

**– ఇదేమని అడిగితే హెచ్ఎం నిర్లక్ష్య సమాధానం...**

**డి హీరోహాళ్ మేజర్ న్యూస్ :** విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు చేరుతున్నాయి. మండల స్టాక్ పాయింట్ నుండి అన్ని విద్యాలయాలకు రవాణా చార్జీలతో సహా చెల్లిస్తూ.. పుస్తకాల బట్వాడ జరుగుతుంది. అయితే డి హీరేహాల్ మండల కేంద్రంలో హెచ్ఎం విద్యార్థులను హమాలీలుగా ప్రధానో పాధ్యాయురాలు రామాంజనమ్మ మార్చేసింది. అర క్వింటాల్ కు పైగా ఉన్న పుస్తకాల సంచులను విద్యార్థుల చేత మోపించారు. అంతేసి బరువు మోయలేక విద్యార్థులు ఆపసోపాల పడ్డారు. ఈ దృశ్యాలు నేటి దినపత్రిక మేజర్ న్యూస్ కంట పడ్డాయి. ఇదేంటి మేడం అని హెచ్ ఎం వివరణ కోరే ప్రయత్నం చేయగా.. సమాధానం చెప్పకపోగా ఎదురుదాడి చేసే ప్రయత్నం చేశారు. ఏం బెదిరిస్తున్నావా అంటూ హుంకరించారు. ఎంఈఓ భాషాను వివరణ కోరగా విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏదేమైనా విద్యార్థులతో అంతేజి బరువున్న పాఠ్యపుస్తకాలను మోయించడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రధానోపాధ్యాయురాలు రామాంజినమ్మ తీరును విద్యార్థుల తల్లిదండ్రులు ఆక్షేపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులతో కూలి పనులు చేయించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చు..





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారతదేశం చేసినటువంటి తీర్మానాన్ని ఆమోదిస్తూ ఐక్యరాజయ సమితి సర్వ ప్రతినిది సభ ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదిని అంతర్జాతీయ యోగా దినంగా ప్రకటించడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగాను జీవితంలో ఒక అంతర్భాగం చేసూస్తున్నారని, కులాలకు, మతలకు, ప్రాంతాలకు అతీతంగా మానవులందరినీ ఒక దగ్గరికి చేర్చే శక్తి ఒక్క యోగాకే ఉన్నదని ఇది జ్ఞానం, కర్మ (పని), భక్తి (అంకితభావాన్ని) మూడింటిని అద్భుతంగా ఏకం చేస్తుందని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్ అన్నారు. సాయి వృతి శిక్షణ కేంద్రంలో 10వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఆరోగ్యమే మహా భాగ్యమని మన పెద్దలు అన్నారు. నిత్యం ఉరుకుల పరుకుల జీవితంలో ఒత్తిడి సర్వసాదాహరణమైందని ఎన్నో మానసిక శారీరక శ్రమ అధికం కావడం వలన అనేక రకాల జబ్బులు బారున పడుతున్నారని ఇలాంటి సందర్భాలలో యోగా, ప్రాణాయామం, ధ్యానం తప్పని సరి అని యోగ ద్వార శారీరక వికాసాన్ని, ప్రాణాయామం ద్వార మానసిక వికాసాన్ని, ధ్యానం ద్వార ఆధ్యాత్మిక వికాసాన్ని సమకురుతుందని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతం అవుతుందని మన పూర్వీకుల ద్వారా సంక్రమించిన ప్రాచీన యోగా విధానం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. యోగ ద్వార 18రకాల జబ్బులను తగ్గించుకోవచునని ప్రతి రోజు యోగ చేయడం ద్వారా చక్కటి ఆరోగ్యంతో పాటు వైద్య ఖర్చులు ఆదా చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవ, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం





## -ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి

**ధర్మవరం (కనగానపల్లి) మేజర్ న్యూస్..** విశ్వంలోని ప్రతి మానవునికి యోగ ప్రాణాధారమని, దీనిని ఆచరించి విశ్వంలోని సంపూర్ణ శక్తిని పొంది ఆరోగ్యవంతులు కావాలని ప్రధానోపాధ్యాయు రాలు లక్ష్మీదేవి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కనగానపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దైనందిన జీవితంలో ప్రతి మానవుడు అనేక సమస్యలతో సతమతమవుతుంటారని, దీనిని నిరోధించడానికి యోగా ఒకటే సరైన మార్గమని ఆమె పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ యోగ గొప్పతనాన్ని తెలుసుకొని ఆచరించి,తమ జీవితా లలోఉత్తమ వెలుగులు నింపుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే యోగా గురువు అంకె సుబ్బరాయుడు ద్వారా సూర్య నమస్కారాలు, యోగాసనాలను ఆచరింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రపంచంలో ప్రతి మానవుడు ఆచరించవలసిన అద్భుతమైన ప్రక్రియగా ఆయన పేర్కొన్నారు అనంతరం ఉపాధ్యాయుడు అబ్బాస్ మాట్లాడుతూ యోగ ను విద్యార్థులతో పాటు వయోజనులు కూడా ఆచరించి నేడు మన శరీరాలకు అలముకునే రోగ రుగ్మతల నుండి కాపాడుకోవాలని వారు కోరారు. అనంతరం విద్యార్థులచే సూర్య నమస్కారం యోగ మరియు నృత్య ప్రదర్శనలు ఆచరింప చేయగా, వారిని పలువురు అభినందించారు.కార్యక్రమంలో పి.డీ.లు రమేష్,జెడ్పిహెచ్ఎస్, మాధవ.పిడి. మోడల్ స్కూల్,ఉపాధ్యాయులు నాగన్న, సూర్యనారాయణ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసమే పౌర్ణమి గరుడ సేవ నిర్వహణ

## - ఆలయ ఈవో వెంకటేశులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సు కొరకే పౌర్ణమి గరుడ సేవను ప్రతినెల నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ, దాతలు, అర్చకుల ఆధ్వర్యంలో పౌర్ణమి గరుడ సేవను సాయంత్రం అత్యంత వైభవంగా భక్తాదుల నడుమ నిర్వహించారు. తొలుత చెన్నకేశవ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఉత్సవ విగ్రహాన్ని మేల తాళాలతో, వేదమంత్రాల నడుమ పల్లకిలో ఆ సీనులు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ లు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయ ఈవో వెంకటేశులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములలో నిర్వహించే విధంగా ధర్మవరం పట్టణంలో కూడా కొన్ని నెలలుగా ఈ గరుడ సేవను నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. దాతల సహాయ సహకారములతో ఈ పౌర్ణమి గరుడ సేవను నిర్వహించడం ధర్మవరం ప్రజలు కు ఒక వరంగా మారిందని తెలిపారు. అనంతరం దాతలైన గుర్రం ఇంద్రాణి, గుర్రం శ్రీనివాసులు అండ్ సన్స్.. (శ్రీ వీరభద్ర సిల్క్ ఎంపోరియం) వారిని ఆలయ ఈవో ఆధ్వర్యంలో అర్చకులు చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తాదులు, దాతలు, ఆలయ సిబ్బంది పల్లకిని లాగి ప్రారంభించారు. అనంతరం స్వామి వారు పట్టణ పురవీధులలో ఊరేగింపుగా వెళ్లారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని కోటి సాయిలిపి డిగ్రీ కళాశాల నందు భారతీయ జనతా పార్టీ నాయకులు కోటి సూర్య ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో అంతర్జాతీయయోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి మండల నాయకుడు కోటి సూర్యప్రకాష్ బాబు మాట్లాడుతూ యోగా చేయటం ద్వారా గొప్ప ఆరోగ్య ఫలితాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ యోగ చేయటం అలవ ర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోటి సుధా, బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, కావేటి మల్లికార్జున, రామచంద్ర ,పోతలయ్య, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, యశోద, కప్పల రవి, మండల హరి ,కడియాల కొండ, పరుశురాంబాబు, రాము, గంగాధర్ ,సాకే గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు మొక్కు తీర్చుకున్న తెదేపా నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా గోరంట్ల మండల తెలుగుదేశం నాయకులు మొక్కు తీర్చుకున్నారు. తెలుగుదేశం కూటమి విజయం సాధించడంతో పాటు హిందూపురం ఎంపీగా పార్థసారథి, అనంతపురం ఎంపీగా అంబికా లక్ష్మినారాయణ, పెనుకొండ ఎమ్మెల్యేగా సవితమ్మ విజయం సాధిస్తే బోయకొండకు వచ్చి మొక్కు చెల్లించుకుంటామని వారు మొక్కుకున్న విధంగా రాష్ట్ర వాల్మీకి స్టేట్ మెంబర్ బెల్లాల చెరువు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మనోహర్, హరీశ్‌రెడ్డి, హరిప్రసాద్, గిరిధర్, ఇర్షాద్, ఆంజినప్ప, నిమ్మల శ్రీనివాసులు బొయకొండ గంగమ్మకు వెళ్లి మొక్కును తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం కూటమి అలాగే హిందూపురం, అనంతపురం పార్లమెంటు సభ్యులు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఘన విజయం సాధించినందుకు మొక్కును చెల్లించుకున్నామని వారు తెలిపారు.



## ముత్యాలమ్మ తల్లికి తెలుగు మహిళల బోనాలు



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ తల్లికి శుక్రవారం శేషం పల్లి గ్రామానికి చెందిన తెలుగు మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతమ్మ ఎన్నికలలో ఘనవిజయం సాధించి నేడు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాల యందు కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారము వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో కామన్ యోగ ఫోటో కాల్ ప్రకారం యోగా నిర్వహించడం జరిగినది. అలాగే ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు యోగ నిర్వహించబడును. దీనికి ముఖ్య అతిథిగా సాంస్కృతిక మండలి ఫౌండర్ శ్రీ ప్రసన్న కుమార్ వివేకానంద కేంద్ర ఆర్గనైజర్ నరసింహులు పాల్గొన్నారు, మాట్లాడుతూ యోగ అంటే శారీరిక వ్యాయమే కాదు మనసును శారీరక ఆరోగ్యాన్ని ఉన్నత ఆలోచనలు కలిగించి మన జీవిత విధానాన్ని మార్చేస్తుంది, ప్రస్తుత జీవన విధానంలో ఉండే బాధ్యతలు మానసిక శారీరక ఒత్తిడి లను అధిగమించడానికి శరీరంలో అనుకూల శక్తినిచ్చి మన విధులను సక్రమంగా నిర్వర్తించడానికి తోడ్పడేది యోగ అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివేకానంద యోగేంద్ర కమిటీ సభ్యులు, మరియు ఆధ్యాత్మిక యోగ కేంద్ర సభ్యులు కేంద్ర సభ్యులు సుబ్బయ్య శెట్టి గజేంద్ర నాగరాజు నాగభూషణ్ రెడ్డి రవి మోహన్ రెడ్డి సి దాసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ ప్రజల యోగ మీద అవగాహన కోసం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది.

## ఎంపీపీని పరామర్శించిన మాజీ మంత్రి



**రొద్దం, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాదపడుతూ బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న రొద్దం ఎంపీపీ చంద్రశేఖర్‌ను మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం నింపారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బి నారాయణ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, తిమ్మయ్య, మున్సిపల్ చైర్మన్ ఫారుక్, సర్పంచ్ రూప,డీలర్లు నారాయణ, అమీర్, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం వన్ టౌన్ సీఐకు ప్రశంసా పత్రం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం 2024 సార్వత్రిక ఎన్నికలను నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టాత్మకమైన చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సిఐ సుబ్రహ్మణ్యం అభినందిస్తూ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ సీఐ సుబ్రహ్మణ్యం చేసిన సేవలను కొనియాడారు. సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పోలీస్ శాఖలో సిఐ గా నా బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందని, ఈ అవార్డు, ఈ ప్రశంసా పత్రం మా అధికారులు, సిబ్బందికే అంకితం అవుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన పోలీస్ శాఖ అధికారులకు సిబ్బందికి మరోసారి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## యోగా జీవితంలో భాగమవ్వాలి : జూనియర్ సివిల్ జడ్జి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : దైనందిన జీవితం లో క్రమం తప్పకుండా యోగా చేయడం మూలంగా ఆరోగ్య పరిరక్షణతో పాటు జ్ఞాపకశక్తి ఏకాగ్రత మెరుగుపడతాయని. జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో యోగా ఆసనాలు చేసి యోగా విశిష్టత ను జడ్జి వివరించారు. యోగా గురువు చంద్ర శేఖర్ రెడ్డి జడ్జి తో పాటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కి సూర్య నమస్కారాలతో ప్రారంభించి వివిధ అసనాలను చేయించి వాటి మూలంగా సమకూరే ప్రయోజనాలను తెలియజెప్పారు.. ఈ సందర్భంగా జడ్జి ప్రసంగిస్తూ యోగా చేయడం బహుళ ప్రయోజనాలు సమకూరుతాయని వివరించారు. ప్రారంభం లో కాస్త కష్టం అనిపించినా దైనందిన జీవితం లో క్రమం తప్పకుండా చేస్తే అందమైన శరీరం పొందడం తో పాటు ప్రాణాపాయం వంటి విశిష్ట ఆసనాలు ద్వారా రక్తప్రసరణ పెరిగి మానవ మేధస్సు మెరుగుపరుస్తుందని వివరించారు. కార్యక్రమం తదుపరి యోగా గురువు చంద్రశేఖర రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అద్యక్షుడు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు శ్రీనివాసులు లెక్కల యదుభూషన్. ఇందిర చల్లా చంద్రశేఖర్ కోర్టు సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, సిబ్బంది మంజునాథ్, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుటాగుళ్ల అంగన్వాడి కేంద్రంలో గ్రాద్యుయేషన్ సంబరాలు



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలో ఉన్న అంగన్వాడీ మే ర్జింగ్ సెంటర్ నందు శుక్రవారం సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో గ్రాద్యు యేషన్ సంబరాలు నిర్వహిం చారు. అందులో భాగంగా అంగన్వాడి కేంద్రంలోని చదువుకుంటున్న చిన్నారులకు పట్టాను అందజేసి వారిని పాఠశాలల్లో చేర్పిస్తున్నట్లు సిడిపిఓ తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వపు విద్యను చిన్నారులకు అందిం చడం ద్వారా వారు పాఠశాలకు వెళ్లే సమయా రాయడం చద వడం నేర్చుకుం టారని తెలియజేశారు. అంతేకాకుండా పిల్లల కు బడికి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతా రని వివరించారు. సందర్భంగా పలువురికి చిన్నారు లకు పట్టాను అందజే శారు. ప్రతి చిన్నారి తల్లి పిల్లలను అంగ న్వాడి కేంద్రాలలో అందిస్తున్న సద్వి నియోగం చేసుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పెద్ద ఎత్తున సంబ రాలు నిర్వహించి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ మమత, అంగ న్వాడి కార్యకర్తలు రామలక్ష్మి , సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## పులమతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో యోగ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు యోగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా పిడి రామాంజనేయులు మాట్లాడుతూ కుషల్ హెల్త్ కేర్ వారు గత నాలుగు రోజులుగా విద్యార్థులకు యోగ నేర్పించడం జరిగిందని వారి సహకారంతోనే ఈ కార్యక్రమం జయప్రదం అయిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు పాఠశాల తరఫున తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు కుషాల్ హెల్త్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కందికుంట చిత్రపటానికి పాలాభిషేకం

తనకల్లు, మేజర్ న్యూస్: కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, జనసే న మండల కన్వీనర్ కె.వి రమణ, జిల్లా బీసీ నాయకులు సోంపాలెం నాగభూషణ తదితర నాయకుల ఆధ్వర్యం లో శుక్రవారం మండల పరిధిలోని సిజీ ప్రాజెక్ట్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీర్ రెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణ, క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున, జనసేన మండల కన్వీనర్ కె.వి.రమణ, సీనియర్ నాయకులు మల్లెపూల రవి, మహబూబ్ బాషా, ఎమ్మెస్ శ్రీనివా సులు, పూజారి కిష్టన్న, లోకేష్ రెడ్డి, సోమశేఖర్ నాయుడు, కొర్ర భూషణనాయక్, జూనియర్ ఎన్టీఆర్



ఫ్యాన్స్ అధ్యక్షుడు వినోద్, సత్య నారా యణ, కుమార్, రెడ్డి ఖాన్, ఓబులేసు, నరసింహులు, రమణ, వెంకటేశు, సత్యనారా యణ, మాధవ రెడ్డి, మహబూబ్ బాషా, నవీన్ కుమార్, జిల్లా రవి, వెంకటేష్, వెంకట రమణ, గంగులప్ప, రాజా, రాజు నాయక్, పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో రెవెన్యూ శాఖ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి శాఖలోని అన్ని సేవలను అందిస్తూ ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా రెవెన్యూ శాఖ ఉందని డిఏఓ వెంకటస్వామి పేర్కొన్నారు. పుట్టపర్తి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము లో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. డీఈవో వెంకటస్వామి తాసిల్దార్. వేణుగోపాల్, అధ్యక్షతన రెవిన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ రికార్డులు ఆర్.యస్.ఆర్, చిట్టా,1బి, ఆడంగల్, స్కేచ్,గ్రామ పటం, రీసర్వే, వెబ్ల్యాండ్, సివిల్ సప్లేయిస్,వ్యవసాయ గనంకాలు,జనాభా లెక్కలు,ఎన్నికలు,క్రాప్ బుకింగ్,కుల ఆదాయ సర్టిఫికెట్లు, జనన,మరణ, ప్రకృతి విపత్తులు,అన్ని రకాల సర్టిఫికెట్లు గురించి వివరించడమైనది, రెవిన్యూ శాఖలో గ్రామ రెవిన్యూ అసిస్టెంట్ నుండి ఆఫీసర్ స్థాయి వరకు ప్రతి స్థాయి కీలకమైనది, నిత్యము ప్రజలకు అందుబాటులో వున్నది రెవిన్యూ శాఖని తెలియ జేసినారు, ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నివేదికలు సమర్పించవలెనని తద్వారా వివాదాలకు తావుండదని రిటైర్డు డి.టి నాగార్జున శెట్టి తెలిపినారు, ప్రతి సం/- పంటనమోదు తప్పనిసారిగా చేయాలని అశోక్ గుప్తా రిటైర్డు ఆర్.ఐ, ప్రతి ఉద్యోగి డ్రా ఫ్టింగ్ కంప్యూయూటర్ అవగాహన పెంచుకోవాలనీ , రెవిన్యూ శాఖలో



గ్రామ రెవిన్యూ అధికారి పాత్ర కీలకమని తహశీ ల్దార్ తెలియజెసినారు. అయితే రెవిన్యూ శాఖలో టీమ్ వర్కు చాలా అవసరమని తెలియజేసినారు, ఈ కార్యక్రమములొ రిటైర్డు రెవిన్యూ అధికారులైన నాగార్జున శెట్టి, ఆశోక్ గుప్తా,నారాయణ స్వామి గార్లను శాలువ పూల మాలలు తో సన్మానించడమైనది. ఈ కార్యక్రమములో కే.నరసింహులు, ఈడిటి, ఉదయకుమార్, మనోజ్ కుమార్ రెడ్డి, మంజుల డి.టిలు, డి.ఐ సర్వే. శేఖర్ లక్ష్మిబాయి, సర్వేయర్ వి.ఆర్.ఓ మనోహర్, శ్రీరాములు, లలిత మ్మ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

నల్లమాడ, మేజర్ న్యూస్ :పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహిం చినట్లు ప్రధానోపా ధ్యాయులు భాస్కర్ రెడ్డి తెలిపారు. యోగా దినోత్సవం కార్యక్రమం లో మండల విద్యాధి కారి సురేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు విద్యార్థుల చేత యోగ ఆసనాల ను వేయించారు. విద్యార్థిని, విద్యార్థులు సూర్య నమస్కారాలు తోపాటు యోగ ఆస నాలు ప్రాణవా యువు పిల్చడం తిరిగి వదలడంతో పాటు యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థిని విద్యార్థు లకు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ చంద్ర తోపాటు పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## మానవాళికి భారత్ ఇచ్చిన వరం.. యోగా

### - ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రస్తుత ఉరుకుల పరు గుల పోటీ ప్రపంచంలో, శారీరక, మాన సిక వికాసానికి ఎంతో ఉపయోగపడే యోగ సాధన, ప్రాణ వ్యాయా మాలను మానవాళికి భారత్ అందించిన గొప్ప వరమని శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాద వ్ పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో నెల కొన్న పోటీతత్వం, ఆహారపు అలవాట్లు, మారిన జీవన విధా నాల కారణంగా ప్రతి ఒక్కరూ ఒత్తిడిలకు, రుగ్మతలకు గురి అవుతున్నారన్నారు. మానసిక ఒత్తిడి తొల గించి, ఏకాగ్రత మాన సిక ప్రశాంతత, ఆరోగ్య వంతమైన జీవనం పొందడానికి యోగ ప్రాణాయామాలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలలో యోగా సాధన ఒక ప్రత్యేకమైనదన్నారు. యోగా ప్రాణాయా మాల సాధన వలన కలిగి ప్రయోజనాలను గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా గల దేశాలు నేడు యోగా సాధనకు ప్రాముఖ్యతనిస్తున్నాయన్నారు.ప్రతి ఏటా పగటి సమయం ఎక్కువగా ఉన్న జూన్ 21వ తేదీని ప్రత్యేకంగా యోగా దినంగా ప్రకటించడం జరిగిందన్నారు. యోగా సాధన ద్వారా



ఆత్మస్థైర్యం, ఏకాగ్రత, శారీరక మాన సిక వికాసం, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయి అన్నారు. ప్రతి ఒక్కరూ చిరుప్రాయం నుండే యోగా సాధనకు దైనందిన చర్య లలో భాగంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్య క్షులు మనోహర్, బిజె పి మండల కన్వీనర్ సోమల్ ప్రకాష్, ఓబిరెడ్డి, ఎంఈఓ రమణప్ప, ఈఓఆర్ డి.కృష్ణకుమార్, బాలుర, బాలికల పాఠ శాలల ప్రధానోపాధ్యా యులు రాఘవ, రమా దేవి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు యోగ ఆసనాలను ప్రదర్శిం చారు.

# పీసీ, పీఎన్డీటీ యాక్ట్ అమలు పక్కాగా జరగాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం (పీసీ,పీఎన్డిటీ యాక్ట్) అమలు, డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రకారం జిల్లాలో ఉన్నటువంటి ప్రతి స్కాన్ సెంటర్ యాక్ట్ ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. పీసీ, పీఎన్డిటీ యాక్ట్ అమలు పక్కాగా జరగాలన్నారు. ముఖ్యంగా స్కాన్ సెంటర్స్ లలో సెక్స్ డిటెక్షన్ జరగకుండా చూడాలన్నారు. స్కాన్ సెంటర్స్ లో పనిచేసే డాక్టర్స్ కు మరియు ఇతర సిబ్బందికి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంకు సంబంధించి పూర్తి అవగాహన కలిగి ఉండేలా చూడాలన్నారు. వీరికి సంబంధించి ఒక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆడైనా, మగైనా ఒకటే అను విషయాన్ని ప్రజలందరికి కూడా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపు లో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికే తప్ప కడుపులో పెరుగుతున్నది ఆడ మగ అని తెలుసుకోవడానికి కాదని అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా సెక్స్ డిటెక్షన్ జరిగినట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్స్, బస్టాండ్ లు, సినిమా హాల్స్, మొదలగు పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపైన అవగాహన కలిగించాలన్నారు. ఇదే సందర్భంలో మాతృ మరణాలు జరగడానికి గల కారణాలను నిశితంగా పరిశీలించి వాటిని అరికట్టడానికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మరణాలపై ప్రతినెలా సమీక్ష నిర్వహించాలని, మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయో కారణాలు తెలుసుకొని, సమస్యలు పరిష్కరించాలన్నారు. డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీకి ప్రత్యేకమైన విధులు ఉన్నాయని, వాటిపై స్పష్టతతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ సిరప్ప, పీసీ,పీఎన్డిటీ నోడల్ అధికారి డాక్టర్ యుగంధర్, మాస్ మీడియా అధికారి ఉమాపతి, ఉప డెమో త్యాగరాజు, గంగాధర్, వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

## యోగా సాధన జీవితంలో
# ఎన్నో మంచి మార్పులు తెస్తుంది : ఎస్పీ



పుట్టపర్తి మేజర్ న్యూస్: యోగా సాధన వలన జీవితంలో ఎన్నో మార్పులు తేవడమే కాక మానసిక ప్రశాంతత లభిస్తుందని సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగా డే దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యతో పాటు యోగా చేస్తూ మానసిక ఉల్లాసాన్ని పొందీ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు.ధ్యానం మైండ్ ని శుద్ధిచేసే ఓ ప్రక్రియ అని, ఎన్నెన్నో సంఘటనలతో ఒడిదుడుకులతో మార్పులూ చేర్పులతో సుఖదుఃఖాలతో కూడుకున్నదే జీవితం అని వీటన్నిటినీ యధాతథంగా స్వీకరించేశక్తి ధ్యానం వలన అలవడుతుందన్నారు. ధ్యానం వల్ల ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణముగా జీవించడం ఎలాగో ధ్యానం ద్వారానే అలవడుతుందన్నారు. పోలీసులు విధులలో రోజువారి జీవితాలు ఆరోగ్య మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి పూర్తిగా బయటపడవచ్చునన్నారు. గ్లోబుల్ రిక గ్రేషన్ ద్వారా 2014లో ప్రధానమంత్రి మోడీ యోగను దేశవ్యాప్తంగా అమలుపరిచారని, నేడు ప్రపంచంలో యోగా ఎంతో ఆదరణ నోచుకుంటుందని, యోగా గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యోగ మన దేశ సంప్రదాయంలో ఒక భాగమని దీన్ని ప్రతి ఒక్కరూ పాటించి ఆరోగ్య జీవనం సాగించాలని కోరుకుంటున్నట్లు ఎస్పీ తెలియజేశారు.

## ఆసుపత్రిలో పనిచేయని లిఫ్ట్
# రోగుల అవస్థలు వర్ణనాతీతం

### – పట్టించుకోని అధికారులు
### – ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్న రోగులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో లిఫ్ట్ పనిచేయకపోవడంతో రోగుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. నిత్యం ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వేల సంఖ్యలో వస్తుంటారు. అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను కల్పించాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్ర పోతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని లిఫ్ట్ గత ఆరు నెలల నుంచి పనిచేయకపోవడంతో రోగుల బాధలు అన్నీ ఇన్ని కాదు. నిత్యం రద్దీగా ఉండే ఆసుపత్రి పరిధిలో నెలల తరబడి లిఫ్ట్ పనిచేయక రోగులు అవస్థలు పడుతున్న అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. నిత్యం లిఫ్ట్ మీదుగానే ఆసుపత్రికి చెందిన ఉన్నతాధికారులు వెళుతుంటారు కానీ వాటి గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి లిఫ్టును బాగు చేయించాలని రోగులు కోరుతున్నారు.





# అసెంబ్లీలో ఎమ్మెల్యే కందికుంట ప్రమాణ స్వీకారం

### – ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యేగా కంది కుంట వెంకట ప్రసాద్ శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేత అసెంబ్లీలో ప్రోటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. కదిరి నియోజకవర్గం ఏర్ప డినప్పటి నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చరిత్ర ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి దక్కింది. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చ య్య చౌదరిని కలిసి ఎమ్మెల్యే కందికుంట ధన్యవాదాలు తెలియ జేశారు. ఆపై అసెంబ్లీ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి ఎమ్మెల్యే కందికుంట కలిసి ధన్యవాదాలు తెలియజేయగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ను అభినందించారు. నియోజకవ ర్గంలోని పలు మండ లాల్లో టిడిపి నాయకులు, జనసేన నాయ కులు సంబరాల జరుపుకున్నారు. కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే కందికుంట నడిపిస్తారని నాయకులు ఆశా భావం నాయకులు వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కందికుంటకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధాని అమరావతి లోని అసెంబ్లీలో శుక్రవారం కదిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన కందికుంట వెంకటప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని కదిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదర్శ వంతమైన నియోజ కవర్గం గా తీర్చి దిద్దుతారని తెలియ జేశారు.



# నాణ్యమైన ఆహారం అందించండి

### – ఆహార భద్రత అధికారిణి తస్లీమ్

పామిడి, మేజర్ న్యూస్ : హోటళ్లలో నాణ్యమైన ఆహారంను అందించాలని ఆహార భద్రత అధికారిణి తస్లిమ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఫాస్ట్ఫుడ్ సెంటర్లు, బేకరీలు, హెూటళ్లను శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ లైసెన్సులు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు. లైసెన్సులు లేకుండా ఆహార పదార్థాలు క్రయ విక్రయాలు జరుపరాదన్నారు. మరోసారి ఇలానే జరిగితే జరిమానా విధిస్తానంటూ హెచ్చరించారు.



# గత ఐదేళ్లల్లో అభివృద్ధిని విస్మరించిన జగన్

**-టిడిపి నాయకుల విమర్శ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఒక్క ఛాన్స్ అంటూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలకు నరకాన్ని చూపించాడని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు,తెదేపా హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడు శశాంక్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెదేపా నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి వైకాపా నాయకుల తీరుపై మండిపడ్డారు. వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో ఉండి రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకుండా వదిలేసాడని మండిపడ్డారు. అయితే ప్రజలు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించి వైకాపా పార్టీకి సరైన గుణపాటాన్ని చెప్పారు. కేవలం 11 సీట్లకే పరిమితం చేస్తూ వైకాపా నాయకుల అహంకారాన్ని అణిచివేశారాన్నారు. ప్రజలు వైకాపా పార్టీకి సరైన గురపాటం చెప్పినప్పటికీ వారిలో అహంకారం తగ్గలేదని వివరించారు. 2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు వైకాపా ప్రభుత్వానికి ఈవీఎంలు అంతా మంచే చేశాయి అని చెప్పి నేడు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందంటూ గగోలు పెట్టడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రెండు రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెదేపా వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కి పరిమితం అవుతుందని దోషం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో తెదేపా పార్టీని ఆ పార్టీ నాయకులను తీవ్రస్థాయిలో హింసించి నేడు తమపై దాడులు జరుగుతున్నాయి అంటూ వైకాపా నాయకులు చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. త్వరలోనే అక్రమాలకు పాల్పడిన వైకాపా నాయకుల జీవితాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రతిపక్ష హోదాలో ఉండగా ఘోరంగా అవమానించిన వైకాపా నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందాలని తెలిపారు. నేడు ప్రతిపక్షమే లేకుండా వైకాపా నాయకులు చేసుకుని అందరిని నవ్వుల పాలయ్యారని చెప్పారు. కేవలం డబ్బులు పంచితేనే ఓట్లు పడవన్న విషయాన్ని నేటికైనా వైకాపా నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు.

# రైతులకు ప్రోత్సాహకాలు అందించి ఆదుకోవాలి

**-ఏరువాక పౌర్ణమి ప్రారంభోత్సవంలో**
**ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సి.మల్లికార్జున**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాలు అందించి ఆదుకుని వ్యవసాయాన్ని పండగలా మార్చాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిసి.మల్లికార్జున కోరారు. శుక్రవారం జిల్లా రైతు సంఘం ఆద్వర్యంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా అనంతపురం మండలం కందుకూరు గ్రామ పొలములో వేలాది రైతుల ఆద్వర్యంలో ఏరువాక సాగు పౌర్ణమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రోత్సాహాలు ఇవ్వడంలో విఫలం చెందాయని ఎన్నికల సమయంలో చెప్పే వాగ్దానాలు అధికారము చేపట్టిన అనంతరం ఆచరణ సూన్యమన్నారు. వ్యవసాయ రంగ కుటుంబాలను ప్రత్యేకముగా గుర్తించి ప్రోత్సాహలతో కూడిన గుర్తింపు కార్డు ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండు చేశారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పి రామకృష్ణ, జిల్లా కౌవులు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ రామకృష్ణ జిల్లా నాయకులు వెంకటరాముడు, బుల్లె నగేష్, పుల్లారెడ్డి, శ్రీరాములు, నల్లప్ప, ఓబులేసు, రామాంజనేయులు, శివయ్య, లింగమయ్య, బ్రహ్మయ్య ,రైతు నరసింహులు, నాగేష్, రామాంజనేయులు, పుల్లమ్మ, పోలిన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ సీట్ల భర్తీ కోసం ముగిసిన పరీక్షలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలలో 6,7,8,9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈనెల 20,21 తేదీలల్లో నార్పల పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బుకొఠారి, బీసీ గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ సంగీతకుమారి శుక్రవారం తెలిపారు. 20న 6,8వ తరగతులకు ,21న 7,9 వ తరగతులకు మధ్యాహ్నం 3.00 నుండి 5.30 వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో బీసీ గురుకుల పాఠశాలల్లో మొత్తం 63 సీట్లకు గాను మొత్తం 1301 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని, 957 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని, 344 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, అనంతపురము, సత్యసాయి జిల్లాల గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షను నిర్వహించినట్లు జిల్లా కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు.



## లీగల్ అడ్వైజర్ పదవి నుండి తొలగించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గత ఏడు సంవత్సరాల నుంచి అనంతపురం ఎస్పీ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్గా విధులు నిర్వహిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో లీగల్ ఒపీనియన్ తప్పుడు నివేదికలు ఇస్తూ ఎస్సీ ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాడని, వెంటనే అతన్ని అక్కడి నుంచి తొలగించాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలోని 392/2019 అనంతపురం వన్ టౌన్ పిఎస్ పరిధిలో దళిత యువకుని హత్య చేస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కట్టలేదని, దీంతో బాధితులు కోర్టు పోయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద ఆల్టర్ చేయించుకున్నారని, ఇలా అనేక కేసుల్లో ఎస్సీ,ఎస్టీ కేసుల్లో బాధితులకు అన్యాయం జరుగుతుందని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రోగులకు అన్నదానం

**- శ్రీ సత్య సాయి సేవ సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టపర్తి సత్యసాయిబాబా వారి ఆశీస్సులతో 320 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్ లను ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులతో పాటు గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు దాతల సహాయ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు చేస్తున్న సేవలు స్ఫూర్తినిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకున్నప్పుడు మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం వారు శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి, దాతకు, ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలుగా ఆసక్తి ఉన్నవారు సెల్ నెంబర్ 9966047044, 9030 444065 గాని సంప్రదించాలని తెలిపారు.

## కంది విత్తన పంపిణీలో పాల్గొన్న తెదేపా నాయకులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో కంది విత్తన పంపిణీ కార్యక్రమం తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ చౌదరి, బిజెపి కన్వీనర్ వేణుగోపాల్, చంద్రశేఖర్, అక్బర్, నరసింహ మూర్తి, సిద్దన్న, చంద్రమోహన్, దాసరి రామంజి,చెన్నకేశవులు,ధర్మపురి నాయుడు, బలిజ నాగేంద్ర, కనుమప్ప, చంద్రన్న, అధికారులకు గోవిందప్ప, కవిత, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను సత్యసాయి జిల్లా బిజేపి అధ్యక్షుడు జిఎం శేఖర్ కలిశారు. మంత్రిగా బాద్యతలు చేపట్టిన అనంతరం ఆమె కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. మీ సారథ్యంలో పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి చెందాలని బిసి పవర్‌లూమ్స్ చేనేత కార్మికుల సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన కోరడం జరిగింది.

## యోగా పోటిల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కలెక్టర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వివేకానంద యోగ కేంద్రం,యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్ శుక్రవారం పోలీసు పరేడ్ మైదానంలో బహుమతులు, ప్రశంసపత్రాలు ప్రధానం చేశారు. బాలికల విభాగంలో లాస్య విజయ రెడ్డి ,సుదీర్షారెడ్డి ,సుమన, విశ్వాని , బ్రహ్మీని,శ్రావ్య, బాలుర విభాగంలో యజ్ఞరూప్ యాదవ్ ,విగ్నేష్ ,వినయ్, సుశాంత్‌లకు కలెక్టర్ ప్రశంసపత్రాలు అందచేసినట్లు వివేకానంద యోగ కేంద్ర, యోగాసన స్పోర్ట్స్ నిర్వాహకులు రాజ శేఖర్ రెడ్డి, దివాకర్,మారుతి ప్రసాద్ తెలిపారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ ప్రశసించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో మన అనంతపురం జిల్లాకి పథకాలు తీసుకొనిరావాలని కలెక్టర్ సూచించారు.

## ఎమ్మెల్యే కందికుంట ప్రమాణస్వీకారంతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు గా కందికుంట వెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయడంతో శుక్ర వారం మండల కేంద్రం లో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచి, తెలుగు దేశం బిజెపి జనసేన పార్టీ లకు జై అంటూ పలు నినాదాలు చేస్తూసం బరాలు జరుపు కున్నారు. తదనంతరం తెలుగు యువత ఆధ్వ ర్యంలో 30 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగు యువత మండలాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ లో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయడంతో మండ లంలోని తెలుగు తమ్ముళ్లలో పండగ వాతావరణం నెలకొం దన్నారు. 20 సంవత్స రాలుగా ప్రజలకు సేవ చేస్తూ రాజకీయాల్లో అనేక ఒడుదడుగులు తట్టుకొని ప్రజల పక్షాన నిలబడి ప్రజా నేతగా ప్రజలను మెప్పించి గెలిచిన నాయకుడు కందికుంట వెంకటప్ర సాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ, తెలు గు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, మండ ల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, తెదేపా సీనియర్ నాయకులు మల్లెపూల రవి, మైనార్టీ నాయకులు మా భాష, దస్తగిరి, జియావుల్లా, వార్డ్ మెంబర్ దామోదర, యువ నాయకులు బాగేపల్లి అశోక్ తోట కిషోర్ ప్రసాద్ మురళి దేగానివారిపల్లి శంకర నాయుడు, వాల్మీకి వినోద్ వందేమాతరం నవీన్, వంకపల్లి మాధ వరెడ్డి, చిన్నప్ప,చంద్ర ప్ప, కోటూరు మస్తాన్, బేల్దారి శ్రీనివాసులు పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలి..

### - ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఎన్ ఎస్ యూ ఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు నీట్ పరీక్ష ని వెంటనే రద్దు చేసి.. 24 లక్షల మంది విద్యార్థుల కి న్యాయం చేయాలని, అస మర్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని బ్యాన్ చేయాల ని డిమాండ్ చేస్తూ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని.. ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబిలేసు, గిరీష్, చైతన్య, ప్రదీప్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రమాణ స్వీకారం..

### అనంత సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం శుభ సందర్భంగా పేదలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత భోజన కార్యక్రమం ఓంకార్ రెడ్డి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లింగారెడ్డి, సురేష్,చాపల హరి, కృష్ణం రఘు,నరేష్, బోయ నరేష్, ఇబ్రహీం, ఆది, బ్రహ్మ, విజయ్ కుమార్, ప్రిన్స్ రఘు, మహేష్, నవోదయ విజయ్, కుళ్లాయప్ప, సాయి, భాష, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి

## - భూ సర్వే కొచ్చిన అధికారుల ఎదుట రైతుల ఆవేదన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో 342 జాతీయ రహదారి నిర్మాణం కారణంగా గతంలో భూములు కోల్పోయామని, ప్రస్తు తం ఆ భూములలో విస్తరణ పేరిట భూ ములు సేకరించిన జీవ నోపాధి కోల్పోవాల్సి నా పరిస్థితి నెలకొం టుందని, తమకు తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శుక్ర వారం రహదారి విస్తర ణకు సర్వే నిమిత్తం వచ్చిన అధికారులు ఎదుట రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశా రు. గతంలో 342 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పట్టణ శివారులో పది మంది రైతులు సాగు చేసుకుంటున్నా భూములు సేకరిం చడం జరిగిందన్నారు. పరిహారంగా తక్కువ మొత్తాన్ని అందించడం జరిగిందన్నారు. రెండు లైన్ల రహదారి కోసం తమ కొద్దిపాటి భూములలో అధిక ప్రాంతాన్ని కోల్పోయా మని, తిరిగి నాలుగు వరుసల రహదారి నిమిత్తం అదే భూము లలో భూసేకరణ నిమి త్తం సర్వే చేపట్టడం జరిగిందని, తద్వారా సాగుభూములు సర్వం కోల్పోయి వీధిన పడాల్సి వస్తుందని వారు అధికారుల దృష్టి కి తెచ్చారు. తమకు జీవనోపాధి కల్పిస్తున్న సాగు భూములను రహదారి నిమిత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, తాము జీవనోపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి దాపురిస్తుం దన్నారు. జాతీయ రహదారి నిమిత్తం గతంలో సేకరించిన తమ భూములకు గత ప్రభుత్వం కొద్దిపాటి పరిహారం అందించిం న్నదని, కోట్లాది రూపా యలు విలువ చేసి భూములకు అర కొరగా పరిహారం అందించడం జరిగింద న్నారు. తద్వారా అత్యంత విలువైన భూములను కోల్పో యామని తిరిగి భూసేకరణ పేరిట ఉన్న కొద్దిపాటి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ప్రయ త్నిస్తోందన్నారు. తమ జీవనోపాధి కోసం గతంలో ఇచ్చిన దాని కన్నా ఎక్కువ పరిహా రం అందించి ఆదుకోవాలన్నారు. జాతీయ రహదారి జేఈ రాజేష్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేపట్టా మని భాదితుల సమ్మ తి మేరకు పరిహారం అందించడానికి కృషి చేస్తామన్నారు. రహ దారి నిర్మాణం కారణం గా భూములు కోల్పో తున్న రైతులకు న్యా యం జరిగేలా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లి బాధితుల సమ్మతి మేరకు భూసేకరణ జరిగేలా కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ రైతులకు తెలిపారు.

## చిన్నారికి రక్తదానం



పామిడి, మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న ఓ చిన్నారికి అరుదుగా ఉండే ఏబీ పాజిటివ్ రక్తంను దానం చేసి జనసేన యువనాయకుడు సాయి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో నివాసం ఉండే సాయి బంగారు శీన బంగారు షాపులో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ రక్తదానం చేస్తూ సమాజ సేవలోనూ తరిస్తున్నాడు. గుంతకల్లు పట్టణంలో 16నెలల చిన్నారికి అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో వెంటనే తాను రక్తదానం చేశారు. ఆ చిన్నారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్యా దవ్తో పాటు స్థానికులు సాయిని అభినందించారు.

## శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల ఆలమూరు లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. బి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం యోగ దినోత్సవ లక్ష్యం అన్నారు. మనస్సు - శరీరం, లేదా ఆలోచనలు - చర్యలు లేదా సంయమనం- సంతృప్తి లేదా మానవులు - ప్రకృతి మధ్య సామరస్యాన్ని యోగా ప్రతిబింబిస్తుంది. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడుతాయి. యోగాను విద్యార్థులు వారి దినచర్యలో భాగం చేసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్. జి. గోవర్ధన్, విద్యార్థి వ్యవహారాలు ఇంఛార్జి డాక్టర్. కొండారెడ్డి, ఆచార్యులు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ జి. ఆర్. రామస్వామి, పరిపాలన అధికారి ముత్యాలప్ప, పి. డి. రాజు, స్వాతి, కళాశాల బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : అత్యంత వెనుకబడిన మండలమైన అమడగూరు మండలంలో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈనెల 23న శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమ ఆధ్వర్యంలో బెంగళూరు, సప్తగిరి హాస్పిటల్ వారి సహకారంతో ప్రధానంగా ఎదుర్కొం టున్న గుండె జబ్బు లు, కిడ్నీ స్టోన్, న్యూరో సర్జన్, క్యాన్సర్ తది తర వ్యాధులకు ఆది వారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారు ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు, తమ ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు. ప్రధా నంగా అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షలు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆశ్రమ నిర్వాహరాలు అరుణ జ్యోతి ఫోన్ నెంబర్ 9381750414 ద్వారా సంప్రదించ వచ్చని పేర్కొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో యోగా దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వామేరీ, సుపీరియల్ సిస్టర్ మాధవి, సిస్టర్ సాగరీ మేరీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో యోగాసానాలను చేయించారు. యోగా క్రమం తప్పకుండా చేయడం ద్వారా ఒత్తిడి దూరం చేసుకోవచ్చునని, పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### – ప్రమాణ స్వీకారం అనంతరం విజయవాడలోని అమ్మవారి ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### – దగ్గుపాటి దంపతులతోపాటు, అమ్మవారిని దర్శించుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దంపతులు

### – నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేక పూజలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజయవాడలోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ దంపతులతో పాటు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దంపతులు దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన అమ్మవారి ఆలయానికి వెళ్లారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అలాగే జిల్లా ప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవాలని ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ అమ్మవారికి ఎంతో ఇష్టమైన శుక్రవారం రోజు ప్రమాణ స్వీకారం చేయడం తన అదృష్టం అన్నారు. అలాగే ఇవాళ అమ్మవారిని దర్శించుకోవడం కూడా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కచ్చితంగా అమ్మవారి కృప రాష్ట్రంపై ఉంటుందని.. ఇకనుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఏపీ ప్రజలకు అన్ని మంచి రోజులే ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు లో ఉన్న శ్రీ వాణి హై స్కూల్ నందు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. యోగ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కర్నూలు ఇంచార్జ్ అంకల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులతో కలసి యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, కలుగుతుందన్నారు. ఈ యోగా చేయడం వల్ల క్రీస్తు పూర్వం పూర్వీకులు ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. అటువంటి యోగాను మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 2014 స"లో మన దేశానికి పరిచయం చేసి పూర్వ వైభవం తీసుకొచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి హై స్కూల్ ప్రిన్సిపాల్ బాలస్వామి, ఎన్డీఏ కూటమి నాయకులు, మరియు హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆటోనగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక బృందం తో కలిసి యోగాసనాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పతాంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అద్భుత వరం యోగ విజ్ఞానం అన్నారు. యోగా సాధనతో శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. యోగా అంటే శ్వాస మీద ధ్యాస తో ధ్యానం చేయడం ద్వారా మనసులోని అంతర్గత శక్తిని పెంపొందించుకోవడం అన్నారు. అనేక మానసిక సమస్యలకు యోగ ఒక పరిష్కారం మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి అన్నపూర్ణ, వ్యాయామ అధ్యాపకురాలు జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ఆర్. ఘని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల అన్నదానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :మడకశిర ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజుగా రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణాస్వీకారం చేయడాన్ని పురస్కరించుకుని అనంతపురము నగరంలోని సర్వజన ఆస్పత్రి ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అనేక పోరాట్లాల్లో ముందున్న ఎంఎస్ రాజు మడకశిర ఎమ్మెల్యేగా మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నపెద్దన్న, ఎంఎస్ఎఫ్ నగేష్, యు.రమణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు

హిందూపురం మేజర్ న్యూస్:-గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోషియేషన్ (రి.నెం. 13/2020) అభ్యున్నతి దృష్ట్యా హిందూపురం లో వార్డ్ ఎద్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ గా పని చేస్తున్న బి. జయ ప్రసాద్ రెడ్డి ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, మరూరు గ్రామసచివాలయం లో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హర్షవర్ధన్ ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, హిందూపురం లో వార్డ్ అడ్మిన్ సెక్రటరీ గా పనిచేస్తున్న టి.చంద్ర శేఖర్ ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకోవడమైనదని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భీమిరెడ్డి అంజనరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేసి, అసోషియేషన్ కు మరింత మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆశిస్తూనాను అంటూ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన రాష్ట్ర జనరల్ సెక్రటరీ జయప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి తో పనిచేస్తామని , రాష్ట్ర కమిటీ లో నాకు తగిన ప్రాధాన్యం ఇచ్చి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భీమిరెడ్డి అంజన రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ ఎంపిక పట్ల సచివాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.





## గర్భిణులకు పౌష్టిక ఆహారం అందజేసిన లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే గర్భిణీ మహిళల పరీక్షలు శుక్రవారము నాడు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 75 మంది మహిళలకు ఉచిత%శీ%గా పౌష్టికా హారం అందజేసే కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది,గర్భిణీ మహిళ లు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

# వైద్య విద్యతో వ్యాపారమా?

### నీట్ పరీక్షను రద్దు చేయాలి... ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నీట్ పరీక్ష ఫలితాలపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, నీట్ పరీక్షను రద్దు చేసి ఎన్టిఏ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మోకలపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుళాయిస్వామి మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన నీటి పరీక్ష ఫలితాలలో దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని అన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. నీట్ పరీక్షలలో విద్యార్థులకు మైనస్ మార్కులు కూడా ఉండడం జరుగుతుంది కానీ 720 కి 720 మార్కులు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నించారు. 720కు వచ్చినటువంటి 64 మంది విద్యార్థులలో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారు కూడా ఉన్నారని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులకు అటెంప్ట్ చేయకపోయినా కూడా 720కి 720 మార్కులు వేశారని పేర్కొన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు . ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను వ్యాపారంగా మార్చే విధంగా నీట్ పరీక్షలలో పేపర్ లీకేజ్ చేసి వాళ్ళ విద్యాసంస్థలకు సంబంధించిన వారిని ఫస్ట్ మార్కులు తీసుకురావడం కోసం పేపర్ లీకేజ్ కు పాల్పడడం సరైనది కాదన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులు ఎంతో కష్టపడి చదివిన వారు ఇలా పేపర్ లీకేజ్ చేసి మార్కులు రావడంతో కష్టపడిన వారు ఎంతో బాధపడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నీట్ పరీక్షా పేపర్ లీకేజ్ పై సమగ్ర విచారణ జరిపించి నీట్ పరీక్షను రద్దుచేసి మళ్ళీ నిర్వహించాలని, ఎన్ టి ఏ సంస్థ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకరం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు హరికృష్ణ సమీర్ ఆనంద్ హర్ష వినోద్ తరుణ్ వరుణ్ ఆశిష్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన శిక్షణ కార్యక్రమం.. సర్టిఫికెట్లు అందజేత

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శుభశ్రీ సారీస్ ప్రింటింగ్ యూనిట్ నందు వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో సారీస్ హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం మొదటి బ్యాచ్ కి శుక్రవారంతో ముగిసి నట్లు నిర్వాహ కురాలు తెలిపారు. ఈ ము గింపు శిక్షణ కార్యక్ర మానికి ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ వెంకటాచలం, నాబార్డ్ డిడిఎం , వర్డ్ సంస్థ పి. యశోద పాల్గొన్నారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ మహిళలను మంచి నైపుణ్యం పొందిన వాళ్లుగా తీర్చిదిద్దడం మహిళలు స్వయం ఉపాధి కల్పించిన సంస్థకు అభినందనలు తెలిపారు. శిక్షణ పొందిన వారికి బ్యాంకు ద్వారా రుణ వసతి కల్పిస్తామని వివరించారు. నా బర్డ్ డిడియం అనురాధ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ మహిళలు హ్యాండ్ బ్లాక్ పెయింటింగ్ చక్కగా వినియోగించుకున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభిం చడం అభినందనీ యమని 20 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందని వివరించారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు తోపాటు టూల్ కిట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.





## గ్రంథాలయంలో యోగా దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు వేంకటేశపప్ప, చలపతిలు పాల్గొని యోగా చేయ డం ద్వారా జరిగే ప్రయోజనాలు, వివరించారు. యోగాతో ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునని, ఆరోగ్యంగా పదిలంగా కాపాడుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సీ ఇంతియాజ్ అహ్మద్ ,రామంజీనమ్మ, నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి పంటను సాగు.. రైతులకు సిరులు



కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : ఎ రైతుల పాలిట కల్ప తరువు పత్తి పంటను సాగుచేస్తే ఆ రైతుల ఇళ్లలో సిరులు కురు స్తాయని పత్తి ఆర్గ నైజర్ కడపల జనా ర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు కల్పతరువు అయిన పత్తిని సాగు చేస్తే రైతులు బాగుపడతారని ఆయన తెలి పారు. పత్తి సాగు కోసం రైతులు నేరుగా నన్ను సంప్రదించాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింది ఫోన్ నెంబర్లు కు 9959367663, 8688168387 కోరారు.

## వారపు సంత వేలం

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి వారం నిర్వహిస్తున్న వారపు సంతను శుక్రవారం మండల విస్తరణ అధికారిని నసీమా అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. ప్రభుత్వ వేలం గా 32,700 నిర్ణయించగా హెచ్ పాఠశాలలు అంజినప్ప 36,500 కు వేలంపా టను దక్కించు కోవడం జరిగింది. తద్వారా ఏడాది పాటు సంత వసూలు గేటు రుసు ము వసూలు చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## సప్తగిరి కళాశాలలో అందుబాటులో బీసీఏ - బిబిఏ కోర్సులు

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని సప్తగిరి కళాశాలలో బీసీఏ, బిబిఏ కోర్సులో విద్యను అభ్యసించడానికి ఆల్ ఇండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏఐసిటిఈ ద్వారా అనుమతి లభించిందని పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలుపుటకు హర్షిస్తున్నామని ఏ ఓ గంగిరెడ్డి పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఈ కోర్సులలో చేరుటకు అర్హులన్నారు. బిసిఏ కోర్సు పట్టణంలో తమ కళాశాలలో మాత్రమే ఉందని సప్తగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి శివశంకర్ రెడ్డి తెలిపారు .ఈ అవకాశాన్ని హిందూపురం పరిసర ప్రాంతాలలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ కళాశాలలో బిబిఏ ,బిసిఏ కోర్సులతో పాటు ఇతర కోర్సులలో విద్యను అభ్యసించడానికి దరఖాస్తులు పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా కోర్సులో చేరుటకు పేర్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అందువలన విద్యార్థులు త్వరపడాలని ఆయన సూచించారు .కోర్సులకు సంబంధించి మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 89 199 60 355 నెంబర్ కు కాల్ చేసి తగిన సమాచారం పొందవచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవం...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడులో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుటారి నరసింహులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మొదటిగా జాతీయ పతాకా విష్కరణ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ కేశవమూర్తి ,బి రాజశేఖర్ రెడ్డి యోగ, ధ్యానం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి ఎంతైనాఉందని వారు తెలియజేశారు. యోగ ప్రాణాయామ చేయడం వల్ల ఆరోగ్యంగా తమ జీవితాలను మలుచుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాంబశివ, కేశవయ్య, నల్లప్ప, ఉమాదేవి, రోజారమణి, సుధారాణి, సాయిప్రసాద్, నల్లప్ప, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్య నారాయణ, యోగా గురువు పి. మల్లి కార్జున రిటైర్డ్ హెడ్ మాస్టర్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యత తెలియచేసి యోగా చేయడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ఎన్నో మానసిక, శారీరక రుగ్మతలను పారద్రోలేందుకు యోగా దివ్య ఔషధంగా మారిదన్నారు. యోగా ప్రతిఒక్కరు ప్రతిరోజు చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్బంగా రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ మాట్లాడు తూ.. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతిగా యోగాను ప్రతి ఒక్కరు సాధన చెయ్యాలని సూచించారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించ వచ్చునని తెలిపారు. అనంతరం ఈ యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన యోగా గురువు పి. మల్లి కార్జున రిటైర్డ్ హెడ్ మాస్టర్, యోగా శిక్షకులను జేఎన్టీయూ తరపున ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్య నారాయణ, స్పోర్ట్స్ కౌన్సిల్ జోజిరెడ్డి లు సన్మానించారు. కార్యక్రమంలో పి.ఆర్. భానుమూర్తి, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య యస్. కృష్ణయ్య, ఆచార్య ఎ.పి. శివ కుమార్, డాక్టర్ జి. మమత పాల్గొన్నారు.

## ఓబులాపురం అంగన్‌వాడిలో 'యోగా డే' 'గ్రాడ్యుయేషన్ డే'

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఓబులాపురం ఎడబ్ల్యుసి నందు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్ప ఆధ్వర్యంలో యోగా డే, గ్రాడ్యుయేషన్ డేలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ఎంపిపి స్కూల్లో చేర్పించడం జరిగిందని, 3సంవత్సరాలు నిండిన పిల్లలందరిని ఎడబ్ల్యుసి నందు నమోదు చేర్చుకోవడం జరిగిందన్నారు. అంగన్‌వాడి నందు నేర్పించే ఆట, పాటల ద్వారా విద్యతో పాటు పిల్లల ఆరోగ్యం, అభివృద్ధికి తోట్పాటునిస్తుందని, పిల్లలను సంసిద్దులు చేయడానికి సహాయ పడుతుందని పిల్లల యొక్క అభివృద్ధి కుంటుపడకుండా దోహదపడుతుందన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు చేతులు కడగడం, పౌష్టికాహారం అందించడంతో పాటు ఎల్‌కేజి, యుకేజీ, పిపి1, పిపి2 ద్వారా నేర్పుతామని, 3సంవత్సరాలు పిల్లలందరిని అంగన్‌వాడి నందు చేర్పించాలని పిల్లల తల్లులకు తెలిపారు. అనంతరం తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు ఎఎన్ఎం, ఆశా ఎడబ్ల్యుడబ్ల్యు, ఎడబ్ల్యుహెచ్, కిశోర బాలికలు హాజరయ్యారు.



## గర్భవతులకు పోషక విలువలపై అవగాహన

### - వైద్యాధికారి డాక్టర్ తేజస్వి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు పోషక విలువలతో కూడిన తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు లాంటివి ఆహారంగా తీసుకోవాలని, దీంతో తల్లితో పాటు శిశువు ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమలపాడు గ్రామంలో గర్భవతులకు ఆరోగ్య విషయాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీనేజీ ప్రెగ్నెన్సీ వలన కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రమాద సంకేతాలు కలిగిన గర్భవతులు తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు శ్రేయస్కరమని, కాన్పుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, ఏఎన్ఎం భ్రమరాంబ,ఎం ఎల్ హెచ్ పి అనురాధ, ఆశా కార్యకర్తలు మంగమ్మ, నాగమ్మ, గౌతమి, 104 సిబ్బంది పాల్గొన్నారు.





## బెలుగుప్ప కేజీబీవీ, ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాల నందు తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఓఆర్డి మాధవరెడ్డి, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రతి ఒక్కరు యోగా చేస్తే ఒత్తిడి దూరం చేసుకోవచ్చని, శరీరక, మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టే గుర్తింపు తీసుకొచ్చిన రోజు ఈ రోజు అని ప్రపంచ యోగ దినోత్సవాన్ని అన్ని సంస్థల్లో, అన్ని జిల్లాల్లో జరుపుకుంటున్నారని, దేవుడిచ్చిన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, దేహానికి యోగ మరియు ద్యానంతో ఎంతో ఉపయోగమని, యోగా చిన్నప్పటి నుంచి ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి నుండి గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలను సత్కరించిన జిఎం శేఖర్

గోరంట్ల, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే మరియు ఎంపీలకు అభినందలు తెలిపే సభ విజయవాడలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్ హాజరై పార్టీ అద్యక్షురాలు ఎంపీ పురందేశ్వరిని, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ను, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ను మరియు సంఘటన మంత్రి మదుకర్ జిని మరియు కదిరి శాసన సభ్యులు కందికుంట ప్రసాద్ లను కలిసి వారిని సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, హిందూపురం అధ్యక్షుడు నగేష్, రామకృష్ణ, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వెంటకట శివప్ప, ఉదయ్, బండారు నాగప్ప మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్ పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల సంబరాలు



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణ పరిధిలోని గన్నెవారిపల్లి కాలనీ లో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ కార్యాలయం నందు జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కటింగ్ జరిపి సంబరాలు జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ జేసీ అస్మిత్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ఆ దేవుని దీవెనలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి,దేరంగుల వెంకటరమణ (జగ్గారెడ్డి),కోన రంగనాయకులు, వెంకటరమణ, దేరంగుల మణికంఠ,రామ కేశవ,కొండా వెంకట శివ,బంటు,నాగఫణి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విస్తృతంగా స్టాప్ డయేరియా క్యాంపెయిన్ చేపట్టాలి

### అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వెలగపూడి, ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం మధ్యాహ్నం అతిసార కేసుల వ్యాప్తి (స్టాప్ డయేరియా క్యాంపెయిన్), తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టరేట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్టాప్ డయే రియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు మైక్రో ప్లాన్ అమలు చేయాలన్నారు. జిల్లా లో అతిసార కేసుల వ్యాప్తి అరికట్టేందుకు కమ్యూనికేషన్ స్ట్రాటజీ/మానిటరింగ్ మెకాని జం అత్యంత ముఖ్యంగా అమలు చేయాలన్నారు. ఈ విషయమై వర్క్‌షాప్ నిర్వహించాలని, డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని, ఆశా వర్కర్ ల ద్వారా తక్కువ బరువున్న చిన్నారులకు జింక్ ప్యాకెట్లను అందించాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఐఈసి యాక్టివిటీల ను చేపట్టాలన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్‌వాడీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు/జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారుల్లో గ్రోత్ మానిటరింగ్ నిర్వహిం చడంపై అంగన్‌వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మరియు తక్కువ బరువున్న పిల్లలకు పోషకాహారం అందించడం చేయాలన్నారు. ఎక్కడా అతిసార కేసులు వ్యాప్తి చెందకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రాణి సుస్మిత, మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజేష్ కుమార్, ఎంపిడిఓ సాల్మన్, సిడిపిఓ లక్ష్మిప్రసన్న, తహసీల్దార్ సుభాకర్, ఈఓఆర్డీ బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు నారీ - భేరీలో పాల్గొన్న పరిటాల సునీతమ్మ

అనంతపురం, మేజర్ న్యూస్ : విజయవాడ... ఎన్.ఆర్.ఐ మహిళా విభాగం, అమెరికా (కోమటి జయరాం, జాగర్లమూడి శివాని) వారి ఆధ్వర్యంలో, విజయవాడ నగరంలోని ఫార్చ్యూన్ మురళి పార్క్ హోటల్ నందు "తెలుగు నారీ భేరి" పేరుతో నిర్వహించిన తెలుగునేల చారిత్రక ప్రజా విజయంలో విజయం సాధించిన వీర నారీమణులకు ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సహచర మహిళా శాసనసభ్యులు, ప్రముఖులతో కలసి పాల్గొన్నారు. ఆమెను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు పాల్గొన్నారు.

